# కాంగ్రెస్ పార్టీ త్యాగఫలమే తెలంగాణ

- తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ ఋణం తీర్చుకోలేం
- ఎక్కడ చూసినా అవినీతి రాజ్యం ఏలుతుంది
- తెలంగాణ సాధించి ప్రజలు శాంతి, స్వపరిపాలన కోల్పోయారు
- టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు
- విద్యానగర్ లోని జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ జెండా ఆవిష్కరణ
- తెలంగాణ ప్రధాత సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం



**శామ్, జూన్02(కెరటం ప్రతినిధి)**

వందలాది మంది ఉద్యమకారులు ప్రాణత్యాగం చేసి సాధించుకున్న తెలంగాణ ఈనాడు అక్రమార్కుల పాలయ్యిందని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా విద్యానగర్ లోని జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ జెండా ఆవిష్కరించి తెలంగాణ ప్రధాత సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు తెలంగాణ ప్రజలు, ఉద్యోగస్తులు సకలజనులు సమ్మె చేసి ఉధృత పోరాటాలు నిర్వహించి సాధించుకున్న తెలంగాణలో చివరకు అన్యాయాలు అక్రమాలు దౌర్జన్యాలు మిగిలాయని అన్నారు. తెలంగాణ సాధించి ప్రజలు శాంతి, స్వపరిపాలన కోల్పోయారని అన్నారు. ఎక్కడ చూసినా అవినీతి రాజ్యం ఏలుతుందని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు మొదలుకొని మంత్రులు ఎమ్మెల్యేల కుటుంబ సభ్యుల పాలనలో కీలకపాత్ర పోషిస్తున్నారని వారి ద్వారా దౌర్జన్యాలు మితిమీరి పోతున్నాయని అన్నారు. అభివృద్ధి పనుల పేరిట కమిషన్లు దండుకుంటున్నారని అన్నారు. ఎక్కడ చూసినా కమిషన్ల వ్యామోహం తప్ప అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదన్నారు. అధికార పార్టీకి ఉపయోగపడే ప్రయోజనాలు తప్ప ప్రజా ప్రయోజనాలు మరిచారని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ఈ సంధర్భంగా ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో కుటుంబ పాలన పోయి కాంగ్రెస్ ప్రభుత్వం రావాలన్నారు కేసిఆర్ అవినీతి కుటుంబ పాలన ప్రజాస్వామ్యానికి మొదటి శత్రువులని అన్నారు. హైదరాబాద్ ఐటీ రంగానికి కంచుకోట అని...ఐటీ కారిడార్‌లో బీఆర్ఎస్ మూధనమ్మకాలను పెంచి పోషిస్తోందని ఆరోపించారు. మూధనమ్మకాలు అభివృద్ధికి గొడ్డలిపెట్టులాంటిదన్నారు. కాంగ్రెస్ కు వ్యతిరేకంగా కొన్ని దుష్టశక్తులు ఏకమయ్యాయని ఆయన దుయ్యబట్టారు. అవినీతిని కూకటివేళ్లతో పెకిలించడానికి సిద్ధంగా ఉన్నామన్నారాయన పేదలను దోచుకునే అవినీతిపరులను కాంగ్రెస్ వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. ఈ కార్యక్రమంలో సుజాతనగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్,మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షులు యండి కరీం పాషా,కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు, జనరల్ సెక్రెటరీ పైడా,రాజేంద్రప్రసాద్,మడిపల్లి శ్రీనివాసులు,ఓబీసీ జిల్లా కన్వీనర్ బాలు.భద్ర రావు,మైనార్టీ కొత్తగూడెం టౌన్ అధ్యక్షులు జానీ పాషా,కిసాన్ కాంగ్రెస్ సుజాతనగర్, పాల్వంచ మండల అధ్యక్షులు లోశెట్టి నాగార్జున, పెంటెం.రాము, ఓబిసి కొత్తగూడెం,సుజాతనగర్ మండల అధ్యక్షులు జయప్రకాష్, కసనబోయిన.లక్ష్మణ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రెడ్డి బోయిన. వెంకన్న, తిరుపతి, రామారావు, మోహన్, కిషన్, లాలు,శ్రీను, యువజన కాంగ్రెస్ జిల్లా సెక్రెటరీ తేజావత్ శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ నాయకులు తెల్లబోయిన వెంకటేష్ ,గణేష్, చిన్న లింగన్న, సాయి, ప్రభాకర్, నాగేశ్వరరావు నాగరాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.





# సోనియమ్మ చలవే తెలంగాణ

- స్వరాష్ట్రంలో బాగుపడ్డది పది కుటుంబాలే
- అభివృద్ధికి నోచుకోని తెలంగాణ రాష్ట్రం
- అవినీతి.. కమీషన్ల మయంగా మార్చిన బీఆర్ఎస్ నాయకులు
- వచ్చే ఎన్నికల్లో గెలిచి తల్లి సోనియా గాంధీకి కానుకగా ఇవ్వాలి
- పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పని చేయాలి
- మాజీ ఎమ్మెల్సీ టిపిసిసి ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరరావు
- సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం



**శామ్, జూన్02(కెరటం ప్రతినిధి)**

సోనియమ్మ చలవేతోనే తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని, స్వరాష్ట్రంలో బాగుపడ్డది పది కుటుంబాలేనని, తెలంగాణ రాష్ట్రం అభివృద్ధికి నోచుకో లేదని, అవినీతి.. కమీషన్ల మయంగా బీఆర్ఎస్ నాయకులు మార్చారని, వచ్చే ఎన్నికల్లో గెలిచి తల్లి సోనియా గాంధీకి కానుకగా ఇవ్వాలని, పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పని చేయాలని మాజీ ఎమ్మెల్సీ టిపిసిసి ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం కేంద్రంలో మాజీ ఎమ్మెల్సీ టిపిసిసి ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం తెలంగాణ తల్లి సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి అనంతరం మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నం నెరవేర్చటానికి అసెంబ్లీలో తెలంగాణ బిల్ పాస్ చేయించిన సీఎల్పీ లీడర్ మరియు మధిర శాసనసభ్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్కకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి వచ్చే ఎన్నికల్లో తల్లి సోనియా గాంధీకి కానుకగా ఇవ్వాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీ సోనియా గాంధీ ఇచ్చారు అని గుర్తుచేశారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ జేబీ శౌరి, పినపాక కోఆర్డినేటర్ మోతుకూరి ధర్మారావు, గరిపేట ఎంపీటీసీ కసనబోయిన భద్రం, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు ఎండి గౌసుద్దీన్, చుంచుపల్లి మండల అధ్యక్షులు పెగడ బిక్షపతి, జిల్లా ఓబీసీ నాయకులు అల్లాడి నరసింహారావు, కొత్తగూడెం నియోజక వర్గం అధ్యక్షుడు గడ్డం రాజశేఖర్, జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాందాస్, జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు శీను, జిల్లా విద్యార్థి నాయకుడు అజ్మీర సురేష్ నాయక్, యాలాద్రి, అరుణ్, వినయ్, కొమరయ్య పాల్గొన్నారు.

